# సినిమా పిచ్చి ఎంత పని చేసింది?

* రచన : చందా రవీందర్

ఉదయము పది గంటల సమయము. డాక్టర్!

డాక్టర్! మా అమ్మకు చాల సీరియస్‌గా ఉంది మీరు ఒకసారి మా యింటికి రావాలి అంటూ ఓ పదునెనిమిది సంవత్సరముల ప్రాయముగల యువకుడు వచ్చి డాక్టరును వెంట తీసుకొని వెళ్ళాడు.

డాక్టరు మంచంలో ఉన్నరోగిని పరీక్షించి ప్రశ్నించి ఓ కాగితముపై ఏవో మందులు వ్రాసిఇచ్చి, ఈ మందులు త్వరగా వాడడం మంచిదని చెప్పి వెళ్ళాడు. మంచంలో ఉన్న వ్యక్తి మూలుగుతూ ''ఓరీ రాజు! ఆ డబ్బాలో ఐదు రూపాయల కాగితం ఉంది. తీసుకెళ్లి ఆ మందులు తీరా'' అంది.

రాజు ఆ మందుల చీటి, ఐదురూపాయలు తీసుకొని బజారుకు వెళ్ళాడు. బజారులో ఆరోజే వేసిన ఏవో క్రొత్త సినిమా వాల్ పోస్టర్లు రాజు కంట బడ్డాయి. ఆ పోస్టర్లలో తన అభిమాన హీరోను చూడగానే రాజుకు ఆ సినిమా చూడాలనిపించింది. రాజు వద్ద సినిమాకు వేరే డబ్బులు లేవు. తన అభిమాన హీరో స్వంతగా భారీ ఎత్తున నిర్మించి ఆ రోజే విడుదల అయిన సినిమా అది. ఇంట్లోకూడ డబ్బు లేదు. ఈ డబ్బులో చూస్తే అమ్మకు మందులు ఎలాగా? అని విచారిస్తూ రోడ్డు వెంబడి నడుస్తూన్నాడు.

''ఈ రోజే బ్రహ్మాండమైన విడుదల. మార్నింగ్‌తో నాల్గు ఆటలు మీ అభిమాన థియెటర్...లో ఆంధ్రుల అభిమాన నటుడు నటించిన గొప్ప తెలుగు సాంఘిక చిత్రం'' అంటూ రంగురంగుల పోస్టర్లు అంటించి ఉన్న జీపు రంగురంగుల కరపత్రాలు వెదజల్లుచూ రాజు ప్రక్కగానే వెళ్ళింది. ఆ మాటలు విన్న రాజుకు, సినిమా చూడాలని ఉన్న కోరిక, ఎలాగైన చూడాలనే పట్టుదలగా మారింది. అక్కడ దగ్గరే ఉన్న స్నేహితుని వద్ద అప్పు అడిగి చూచాడు. అతడు పగలు వరకైనా ఇస్తానని అన్నాడు. రాజు హృదయములో ఆ జీపు వారు అన్నమాటలు ప్రతిధ్వనిస్తూన్నాయి. ఎదురుగా పోస్టర్‌లో తన అభిమాన హీరో సినిమా చూడడానికి రమ్మని ఆహ్వానించినట్లు అనిపిస్తుంది. అమ్మ బాధతో కూడిన మూలుగులు కూడ రాజు మదిలో ఒక మూల విన్పిస్తున్నాయి. ఈ రెండింటి సంఘర్షణలో రాజుకు కాసేపు ఏం చేయాలో తోచలేదు. ఏన్నాళ్ల నుంచో ఆ చిత్రం రిలీజు అయిన వాడు మొదటి ఆట చూడాలనుకున్నాడు.

చివరికి, తన స్నేహితుని వద్ద అడిగి ఉంచిన డబ్బుతో సినిమా చూచి, వచ్చేప్పుడు మందులు తీసుక వెళ్ళవచ్చునను కున్నాడు. కాని డాక్టరు మందులు త్వరగా వాడమన్నాడు కదా అనీ సందేహాము కల్గింది. మూడు గంటల వ్యవది ఆలస్యమయితే పరవాలేదులే అని తననుతానే సమర్ధించుకొని థియెటర్ వైపు నడవ సాగించాడు.

సినిమా చూచాక స్నేహితుని వద్ద డబ్బుతో మందులు కొని ఇంటికి వెళ్ళిన రాజుకు తన ఇంటి ముంరు, చుట్టు ప్రక్కల ఇండ్లవారు చాల

# అర్థంకాని విషయం

రచన :
శ్రీ వి. విజయభాస్కర్.

నా పేరు రామలక్ష్మి, M.B.B.S. పాసయ్యాను. కొంతకాలం ఉస్మానియాలో శిక్షణ పొందాను. ప్రస్తుతం డాక్టర్ గా పనిచేయుచున్నాను నేను చదువుకునే రోజుల్లో నేనొక రచయిత్రిని కావాలనుకునే దాన్ని. దానికి కారణమంటూ లేక పోలేదు. అప్పుడు నేను ప్రతి విషయం గురించి సూక్ష్మంగా ఆలోచించేదాన్ని, నా కిష్టం. కాని వాటిని నిశితంగా విమర్శించే దానిని. అప్పుడప్పుడు సమాజంలో దురాచారాలను కర పత్రాలద్వారా వెల్లడిచేసేదాన్ని. మా కాలేజీలోని తోటి విద్యార్థులు ఈ నా ప్రవర్తన చూసి ఇదొక పిచ్చి రచయిత్రి అవుతుందనుకునేవారు. వాళ్ళ మాటలు నన్ను మరీ ఉద్రేక పూరితురాల్ని చేసేవి.

ఒక నాడు నాలో నిగూఢంగా దాగియున్న అనుమానాన్ని నివృత్తి చేసుకోదలచి నా స్నేహితురాలు సుకన్యతో "నీతో కొంచం సేపు మాట్లాడాలి." అన్నాను.

"మళ్ళీ సమాజంలో దురాగతం ఏమయినా జరిగిందా ?" నవ్వుతూ హాస్యం చేసింది. నాలో కొంచం కోపం వచ్చిన మాట నిజమేగాని తమాయించుకున్నాను.

"ప్రభుత్వం కులమత బేదం లేదంటి కదూ!"

"అవును, కుల మత బేదం నిర్మూలింపబడితేనే గాని, ఈ సమాజానికి వెలుగు కనిపించందు."

"యూ ఆర్ కరెక్ట్! ఇప్పుడు నా సందేహం తీర్చాలి."

అనుమానంగా నా ముఖంలోకి చూస్తూ "అలాగే" అన్నది.

"మాకులం తెలుసుకదా? బ్రాహ్మణకులం. అంటే ఫార్వర్డ్ కాస్ట్. మీది తక్కువ కులం. అంటే షెడ్యూల్డ్ కాస్ట్. మన గవర్నమెంట్ కాలేజీలలో కూడా ఇదే మాదిరిగా రిజిష్టర్ లో ఉంటుంది కదూ! ఉంటుంది. అలా ఎందుకూ అంటాను."

సుకన్య కొంచం సేపు తల గోక్కని "బలే చిక్కే తెచ్చిపెట్టావే." అని, "వెనకబడిన తరగతులవారికి కొన్ని ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికే ఈ కులాల పట్టింపు".

"కుల మత బేదం లేదని చెపుతూ కూడా ప్రతీ దానిలోనూ, ప్రతీ డిపార్ట్ మెంట్ లోనూ ఇలా సదుపాయాలంటూ స్వార్థం చూపడంలో నాకు అర్థం కనిపించడం లేదు." అన్నాను.

"వెనక బడిన తరగతుల వారిని పైకి తీసుకువస్తేనే కదా! అందరూ సమానమయ్యేది."

"అలాంటప్పుడు ఎక్కువ కులస్థుల్లో కూడా కూటికి లేనివాళ్ళు ఉన్నారు. అది సరేగాని నే

---

మంది అగుపడ్డారు. ప్రతి వారికళ్లలో ఏదో అవేదన కనపడుతుంది. రాజుతో ఎవరో అన్నారు 'మీ అమ్మ చనిపోయింది' అని. మందులు జారవిడిచి బావురు మంటూ తల్లిపై పడి ఏడ్వ సాగాడు.

రాజు తర్వాత అనుకున్నాడు తను సినిమాకు వెళ్ళకుండా అప్పుడే మందులు తెచ్చి ఇస్తే అమ్మ బ్రతికేదేమోనని. కాని ఇప్పుడు అనుకొని ఏం ప్రయోజనం.

సినిమా పిచ్చికి అమ్మ బలై యింది.